


# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక



సంపుటి : 02 సంచిక : 14 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శనివారం.06 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4
















# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 14 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శనివారం.06 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## ఎవడ్రా నువ్వు ఇంత టాలెంటెడ్ గా ఉన్నావ్.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎవడ్రా నువ్వు ఇంత టాలెంటెడ్ గా ఉన్నావ్. సమాచర హక్కు చట్టం ఉన్నదే అక్రమార్కుల గుట్టు బయటపెట్టేందుకు. ఆ చట్టం కింద వివరాలు అడిగిన పౌరుడినీ కూడా లంచం అడిగితివి.దానికి పేపర్ ఖర్చులు అని పేరు పెడితివి. నల్గొండ జిల్లా చండూరు డిప్యూటీ ఎమ్మార్వో ఈ మోతేవరి.సమాచార చట్టం కింద వివరాలు అడిగితే రూ 15 వేలు లంచం అడిగి ఏసీబీ ట్రాప్ అయ్యిండు సారు. పేరు చంద్రశేఖరు.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్ డిఏ అథారిటీ సమావేశం.



**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 5**

వివిధ ప్రాజెక్టులకు ఆమోదం :

రు.169 కోట్లతో లోక్ భవన్ (గవర్నర్ బంగ్లా) నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు ఆమోదం. రు.163 కోట్లతో జ్యుడిషియల్ అకాడమీకి పరిపాలనా అనుమతులకు ఆమోదం. 2024-25 వార్షిక నివేదికలు ఇచ్చేందుకు ఆమోదం. అమరావతి నిర్మాణానికి నాబార్డు నుంచి రు.7,380.70 కోట్ల రుణం తీసుకునేందుకు అంగీకారం. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రు.532 కోట్ల మేర ఆమోదం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

## ములుగు మండలం బంజరుపల్లి గ్రామంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా సర్పంచి గా ఎన్నికయిన కంచం రఘుని శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి సీతక్క.





**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 5**

గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని గ్రామాభివృద్ధి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, బీసీ సెల్ కార్యదర్శి గందే శ్రీను,గ్రామ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు కోడిపుంజుల రమేష్,పిట్టల రమేష్, రేగుల సది తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ జిల్లా నర్సంపేటలో మొత్తం 532.24 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 5**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేటలో మొత్తం 532.24 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి,ప్రజాప్రతినిధుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొండా సురేఖ , సీతక్క సీఎం సలహాదారు వేము నరేందర్ రెడ్డి.తో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు. 130 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణం. 82.56 కోట్ల రూపాయలతో హన్మకొండ నర్సంపేట - మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులు. 17.28 కోట్ల రూపాయలతో నర్సంపేట - పాకాల రోడ్డు విస్తరణ పనులు.

56.40 కోట్ల రూపాయలతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ 26 కోట్ల రూపాయలతోప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణం. 20 కోట్ల రూపాయలతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు.

## మాతృభాషను మరుస్తున్న మనకు ఆదర్శం పల్నాడు కలెక్టర్ తెలుగు భాషాభిమానాన్ని కొనియాడిన పవన్ కళ్యాణ్!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5**

పల్నాడు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాజీపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. తెలుగు భాషపై ఆమెకున్న అభిమానం, నిబద్ధతను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. చిలకలూరిపేటలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... కృతికా శుక్లాజీ తెలుగు మాట్లాడుతుంటే, "మీరు ఇక్కడే పుట్టారా?" అని తాను అడిగానని తెలిపారు. "పక్క గుంటూరు-విజయవాడ ప్రాంతం వారేమో అనుకున్నాను, కానీ ఆమె 'లేదు, లేదు... మాది హర్యానా' అని చెప్పారు" అని తెలిపారు. మన మాతృభాషను నేర్చుకోవడానికి మనం ఇబ్బంది పడుతుంటే, హర్యానా నుంచి వచ్చినప్పటికీ, ఆమె స్వయంగా తెలుగు నేర్చుకుని చక్కగా మాట్లాడుతున్నారని పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అభిమానానికి మరియు పిల్లలకు భాషను అర్థమయ్యేలా వివరించడానికి ఆమె పడుతున్న శ్రమకు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇతర ప్రాంతాల వారికి మన మాతృభాషపై ఉన్న గౌరవంపై పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

## తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్‌ను అభివృద్ధి చెందిన జిల్లాగా అగ్రస్థానంలో నిలబెట్టే విధంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి చెప్పారు.




**అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 5**

తుమ్మిడిహట్టి వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి ఈ జిల్లా పంట పొలాలకు నీళ్లిస్తామన్నారు. త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి. శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు, చనాక - కొరాట ప్రాజెక్టు నిర్మాణంతో పాటు, విమానాశ్రయం, విశ్వవిద్యాలయం ఏర్పాటు, సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి పలు కీలక అంశాలను వివరించారు. అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా. జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేకమైన ప్రణాళికలు తయారు చేసి సమీక్షా సమావేశం నిర్వహించి ఇక్కడి సమస్యలను పరిష్కరిస్తాం. ఎక్కడైతే ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యునికేషన్ సరిగా ఉంటుందో ఆ ప్రాంతంలో అభివృద్ధి ఉంటుంది. జిల్లాకు ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఏటీసీ మంజూరు చేశాం. మెడికల్ కాలేజీ ఇచ్చాం. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన తర్వాత జిల్లాకు విశ్వవిద్యాలయం ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. జిల్లాకు విశ్వవిద్యాలయం మంజూరు చేస్తాం. ఎక్కడ పెట్టాలన్నది స్థలం ఎంపికను ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ వర్సిటీని ఇంద్రవెల్లిలో పెడితే బాగుంటుందని నా అభిప్రాయం. దానికి కొమురం భీం విశ్వవిద్యాలయంగా నామకరణం చేస్తే మరింత బాగుంటుంది. ఇది కేవలం నా అభిప్రాయం మాత్రమే. ఎక్కడ పెట్టాలన్నది ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఆదిలాబాద్ జిల్లాకు నీరివ్వడానికి 150 మీటర్ల ఎత్తులో ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినప్పటికీ గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పక్కనపెట్టింది. తొందరలోనే పనులు ప్రారంభించి ప్రాజెక్టును చేపట్టి రైతులను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. అలాగే చనాక - కొరాట ప్రాజెక్టు పనులను కూడా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణంపై ప్రత్యేక దృష్టిని సారిస్తా. ఏడాది తిరిగే లోపు విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రారంభిస్తాం. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో ఎర్రబస్సులు ఆపడమే కష్టమనుకున్న ప్రాంతంలో విమానాలు దిగేలా చేస్తాం. తెలంగాణ ఉద్యమం అంటేనే నీళ్లు, నిధులు, నియాకాలు. కానీ గడిచిన దశాబ్ద కాలంలో నియామకాలు చేపట్టకపోతే, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం తిరిగే లోపు 61 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. 563 మందికి గ్రూప్ -1 ఉద్యోగాలిచ్చాం. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ సంబరాలు ముగిసిన తర్వాత సమీక్ష నిర్వహించి మరో 40 వేల ఉద్యోగాల నియామకాల ప్రక్రియ చేపడుతాం. మొత్తంగా లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తాం. యువత ఉన్నతంగా చదువుకుని ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉద్యోగాలు సాధించి తెలంగాణ కీర్తిని చాటాలి. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి. యువతను ప్రోత్సహించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటగా ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్‌కు వచ్చాను. ఆదివాసీ హక్కుల కోసం పోరాటానికి మారుపేరైన కొమురం భీం ని ఆదర్శంగా తీసుకుని, బిసి ఇంద్రవెల్లి పోరాట స్ఫూర్తిగా ముందుకు వెళుతున్నాం. ఇంద్రవెల్లి అమర వీరుల స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించడమే కాకుండా అమర వీరుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఆదుకున్నాం. జిల్లాలో సున్నపురాయి గనులున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడానికి తొందరలోనే ప్రైవేటు పెట్టుబడిదారులను తీసుకొచ్చి ఇక్కడ సిమెంట్ పరిశ్రమను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటాం. తద్వారా స్థానికులకు ఉపాధి కల్పించే చర్యలు చేపడుతాం. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, అవి ముగిసిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడమే మా లక్ష్యమని చెప్పారు.







# కమలాపురం పంచాయతీ ఏకగ్రీవం....

## సర్పంచిగా వడ్డె సులోచన... ఉప సర్పంచిగా దూదిపాళ్ల భాస్కర్‌రావు
## ఏకగ్రీవం కావడంలో సీఎం రేవంత్ పీఆర్వో, ఎన్ఆర్ఐల కృషి....





నివాస్ న్యూస్ ప్రతినిధి

కారేపల్లి: సింగరేణి మండలం కమలాపురం పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవమైంది. నామినేషన్ల గడువు ఆఖరిరోజైన శుక్రవారం సాయంత్రానికి అన్ని స్థానాలకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలైంది. ఏకగ్రీవాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

గ్రామంలో 8 వార్డులుండగా రెండు వార్డులు జనరల్, రెండు వార్డులు జనరల్ మహిళ, నాలుగు వార్డులు ఎస్టీలకు రిజర్వు అయ్యాయి. సర్పంచిగా వడ్డె సులోచన అలియాస్ రాథోడ్ సులోచన (కాంగ్రెస్), 1వ వార్డు సభ్యునిగా గుత్తా గంగయ్య (కాంగ్రెస్), 2వ వార్డు సభ్యునిగా దూదిపాళ్ళ భాస్కర్ రావు (టీడీపీ), 5వ వార్డు సభ్యురాలిగా అన్నాప్రగడ శాంత కుమారి (టీడీపీ), 6వ వార్డు సభ్యురాలిగా శాగంటి వాణిశ్రీ (కాంగ్రెస్), 7వ వార్డు సభ్యురాలిగా బండి జ్యోతి (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండో వార్డు సభ్యుడు దూదిపాళ్ళ భాస్కర్ రావును (తెలుగు దేశం పార్టీ) ఉప సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని గ్రామస్థులు నిర్ణయించుకున్నారు...

నాడు రాజకీయ ఘర్షణలు.. నేడు ఐక్యతా రాగం...

సింగరేణి మండలంలో కమలాపురం అంటేనే రాజకీయ ఘర్షణలకు కేంద్రం.. సీపీఐ.. కాంగ్రెస్ వర్గాల మధ్య 40 ఏళ్లకుపైగా.. టీడీపీ కాంగ్రెస్ వర్గాల మధ్య పాతికేళ్లకుపైగా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఘర్షణలను నివారించలేని పోలీసు శాఖ ఓ దశలో చిన్నకేసులో గ్రామానికి చెందిన 70 మందికిపైగా వరంగల్ సెంట్రల్ జైలుకు పంపింది. తర్వాత కాలంలో క్రమంగా ఘర్షణలు తగ్గుముఖం పట్టినా రాజకీయ వైరం కొనసాగింది. గత శాసనసభ ఎన్నికల సమయంలోనూ కొంత ఉద్రిక్తత నెలకొంది. గ్రామానికి చెందిన ముఖ్యమంత్రి పీఆర్వో దూదిపాళ్ళ విజయ్, ఎన్ఆర్ఐలు రేపాల సతీష్, వడ్డె సంపత్, శాగంటి లక్ష్మీనారాయణ తదితరులు గ్రామస్థులను ఐక్యం చేసి ఏకగ్రీవంగా చేసేందుకు ప్రయత్నించారు. ఇందుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ నాయకులు సహకరించారు.

వడ్డె సులోచన గత ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుతో సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ దఫా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నేత వడ్డె సీతారామయ్య చిన్న కుమారుడైన రంగారావు సతీమణి ఆమె. సీతారామయ్య కుటుంబం తొలి నుంచి కాంగ్రెస్‌లోనే కొనసాగుతోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతూ మండలంలో ముఖ్య నాయకునిగా ఉన్న దూదిపాళ్ళ భాస్కర్ రావు ఉప సర్పంచిగా ఎన్నికయ్యారు.

భాస్కర్ రావు ఆధ్వర్యంలో కమలాపురంలో ప్రతి ఏటా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2016లో కమలాపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. భారీ ఎత్తున జరిగిన కార్యక్రమంలో నాడు టీడీపీ నేతలుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి, సీతక్క, సండ్ర వెంకటవీరయ్య, పోట్ల నాగేశ్వరరావు, హరిప్రియ, ప్రస్తుత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఎస్టీ కుటుంబం లేని గ్రామం...

షెడ్యూల్ ఏరియాలోని కమలాపురం గ్రామంలో ఒక్క ఎస్టీ కుటుంబం లేదు. ప్రస్తుతం సర్పంచిగా ఎన్నికైన సులోచన, అయిదో వార్డు సభ్యురాలు శాంత కుమారికి గ్రామానికి చెందిన జనరల్ కులాలకు చెందిన వ్యక్తులను వివాహం చేసుకున్నారు. రిజర్వేషన్లు వీరికి అనుకూలించాయి. రిజర్వేషన్లకు తగినట్లు అభ్యర్థులు లేకపోవడంతో 3, 4, 8వ వార్డులు వచ్చే అయిదేళ్లు ఖాళీగానే ఉండనున్నాయి.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారం తీర్చుకుంటాం వికల్ప్ పేరుతో లేఖ?


హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5



మావోయిస్టు వికల్ప్ పేరుతో మరో కీలక ప్రకటన విడుదల చేశారు. మావోయిస్ట్ అగ్ర నేతలు దేవ్‌జీ, రాజిరెడ్డిలు మాతో ఉన్నారన్నారు. హిడ్మా సమాచారాన్ని దేవ్‌జీ చెప్పారనడం అవాస్తవమ న్నారు. చికిత్స కోసం హిడ్మా విజయవాడ వెళ్లారని, విజయవాడలోని కలప, స్మగ్లర్లు మాకు నమ్మ క ద్రోహం చేశారన్నారు. పోలీసులు హిడ్మాను సజీవంగా పట్టుకొని చిత్రహింసలకు గురి చేశారన్నారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ బూటకమని, 13 మందిని పట్టుకుని ఎపి పోలీసులు కాల్చి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. మావోయి స్టు అగ్రనేతల ఆశయాలను కొనసాగిస్తా మని,ఆ లేఖలో పేర్కొన్నారు.

# భారత్ రష్యా దేశాల మధ్య 25 ఒప్పందలపై చర్చ

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ఈ క్రమంలో ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలం ఎయిర్‌పోర్టులో పుతిన్ కు ఘన స్వాగతం పలికారు. ఆప్యాయంగా పుతిన్‌ను ఆలింగనం చేసుకున్నారు. పుతిన్‌కు మోదీ స్వాగతం పలుకుతారని ఊహించలేదని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రకటించింది. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి చేరుకున్నారు. పుతిన్‌కు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఇచ్చారు. రెండు రోజుల భారత పర్యటన సందర్భంగా రష్యా ప్రధాని వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ గురువారం భగవద్గీత ప్రతిని బహుమతిగా ఇచ్చారు. అధ్యక్షుడు పుతిన్‌కు బహూకరించిన కాపీ రష్యన్ భాషలో ప్రచురిం చారు. ఈ సందర్భంగా ప్రధాని ట్వీట్ చేస్తూ.. గీత బోధనలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తిని స్తాయని పేర్కొన్నారు. రష్యన్ భాషలో గీత ప్రతిని అధ్యక్షుడు పుతిన్‌కు బహూకరించాను. గీత బోధనలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తాయి" అని ప్రధాని మోదీ %ౘ%లో పోస్ట్ చేశారు.

రష్యా ప్రధాని పుతిన్ ఈరోజు షెడ్యూల్ ఇదే..

పుతిన్ ఈరోజు ఢిల్లీలోని వివిధ ప్రదేశాలలో అనేక సమావేశాలు %–% సందర్శనలతో బిజీగా ఉండనున్నారు.

ఉదయం 11 గంటలకు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో స్వాగతం లభిస్తుంది. 11:30 గంటలకు ఆయన రాజ్ ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచుతారు.

ఆ తర్వాత, ఆయన హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీని కలుస్తారు, అక్కడ ఇద్దరు నాయకుల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగనుంది. భారత్–రష్యా మధ్య 25 ఒప్పందాలు జరగనున్నాయి.

ప్రధాని మోదీ– రష్యా అధ్యక్షుడు పుతిన్.. ఇండియా–రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశం లో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.

మధ్యాహ్నం 1:50 గంటలకు, హైదరాబాద్ హౌస్‌లో ఉమ్మడి పత్రికా ప్రకటనలు విడుదల చేయనున్నారు. అక్కడ రెండు దేశాల మధ్య కీలక ఒప్పందాలు %–% దౌత్య సంబంధాల గురించి మీడియాకు తెలియజేయ నున్నారు.

మధ్యాహ్నం 3:40 గంటలకు, అధ్యక్షుడు పుతిన్ ఒక వ్యాపార కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ ఆయన భారతదేశంలోని కీలక వ్యాపార నాయకులతో సంభాషించే అవకాశం ఉంది.

రాత్రి 7 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పుతిన్ భేటీ అవుతారు.

రాత్రి 9 గంటలకు ఆయన రష్యాకు బయలుదేరి వెళ్తారు.

# గ్లోబల్ సమ్మిట్ పై తెలంగాణ సర్కార్ ఫోకస్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5

భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన ఏజెండాగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు రాష్ట్ర సర్కార్ సిద్ధమైంది, ఈనెల 8,9, తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగనుంది.. అంతర్జాతీయ స్థాయిలో ఈ వేడుకలను నిర్వహించేందుకు కాంగ్రెస్ సర్కార్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది.ఫ్యూచర్ సిటీలో ఏ రంగంలోనైనా సరే పెట్టుబడులు పెట్టేలా ఇన్వెస్టర్లను తెలంగాణ సర్కారు ఆకర్షిస్తోంది. దాదాపు 3 నెలల పాటు కసరత్తు చేసిన రూపొందించిన ఫ్యూచర్ సిటీ 4.0 ఫార్ములాను ప్రపంచం ముందు ఆవిష్కరించనుం ది. డిసెంబరు 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047కు అనేక మంది దిగ్గజాలు రానున్నారు.అనేక పరిశ్రమల అధినేతలతో పాటు ఇన్నోవేటర్లు, పాలసీ మేకర్లను తెలంగాణ సర్కారు ఒకే వేదికపైకి తీసుకురానుంది. సదస్సుకు 4,800 మందికి ఆహ్వానాలు పంపింది. చాలా మంది ప్రముఖులు సదస్సుకు వచ్చేందుకు అంగీకరించారు. 2,000 వేల మందికిపైగా అతిథులు వస్తారని సర్కారు అంచనా వేస్తోంది. కాగా, ఫ్యూచర్ సిటీలో 70 ఎకరాల విస్తీర్ణంలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మించే ఛాన్స్ ఉంది. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు సినీ ప్రముఖులు కూడా రానున్నారు. సల్మాన్ ఖాన్, అజయ్ దేవగణ్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే ఆసక్తి చూపారు. ప్రపంచ స్థాయి ఫిల్మ్ స్టూడియోలను ఏర్పా టు చేయాలని సల్మాన్ భావిస్తున్నారు. ఇప్పటికే దీనిపై సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. అజయ్ దేవగణ్ కూడా అత్యాధునిక ఫిల్మ్ స్టూడియో, ఫిల్మ్ సిటీని అభివృద్ధి చేయాలనుకుం టున్నారు. సంగీత దర్శకుడు కీరవాణి 90 నిమిషాల పాటు సంగీత కచేరి ఇవ్వను న్నారు.గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరిస్తుంది. సదస్సుకు గౌతమ్ అదానీ, అనంత్ అంబానీ, ఎరిక్ స్పైడర్ ఆనంద్ మహీంద్రా వంటి వారు కూడా వచ్చే అవకాశం ఉంది.




2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లోనే ప్రప్రథమంగా నెట్ జీరో కార్బన్ సిటీగా ఫ్యూచర్ సిటీని రూపుదిద్దనున్నారు

# చైల్డ్ మ్యారేజ్ బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమాలు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసులు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5

పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఐపీఎస్ మేరకు, ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వివాహ పాఠశాలలు మరియు కళాశాలల్లోని విద్యార్దులకు బాల్య నిరోధంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు జరిగాయి. పోలీసు అధికారులు విద్యార్థులకు మ్యా బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు, అలాగే చైల్డ్ రేజ్ ప్రోహిబిషన్ యాక్ట్ కింద ఉండే న్యాయపరమైన శిక్షలు గురించి అవగాహన కల్పించారు.

బాల్య వివాహం వల్ల వచ్చే ప్రమాదాలు

చదువు మధ్యలోనే ఆగిపోవడం

చిన్న వయస్సులో గర్భధారణ వల్ల ఆరోగ్య సమస్యలు

మానసిక ఒత్తిడి, డిప్రెషన్

కుటుంబ ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం

భవిష్యత్తు అవకాశాలు కోల్పోవడం

చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ యాక్ట్ కింద శిక్షలు :

18 సంవత్సరాల లోపు అమ్మాయి / 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహం చేయడం చట్ట విరుద్ధం

బాల్య వివాహం నిర్వహించిన వారికి:

2 సంవత్సరాల వరకు జైలుశిక్ష

1 లక్ష వరకు జరిమానా

బాల్య వివాహం జరిపించిన తల్లిదండ్రులు / బంధువులు:

2 సంవత్సరాల జైలుశిక్ష

1 లక్ష వరకు జరిమానా

మధ్యవర్తులు / పూజారి / ఆర్గనైజర్లు:

జైలుశిక్ష ం భారీ జరిమానా

బాలిక లేదా ఆమె కుటుంబ సభ్యులు కోరుకుంటారు:

బాల్య వివాహం జరిగిన తర్వాత కూడా, అది చట్టపరంగా రద్దు (రద్దు) చేయించుకునే అవకాశం ఉంది.

ఫిర్యాదు కోసం:

1098 (చైల్డ్‌లైన్)

112 (ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్)


సమాజం, కుటుంబం, పాఠశాలలు ు అందరూ కలిసి బాల్య వివాహాలను నిరోధించాలి.

పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తూ, సామాజిక బాధ్యతగా అందరూ ముందుకు రావాలని తెలియజేసారు .

# ఏపీలో ఐదు కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో పీజీ ఫీజుల ఖరారు చేసిన ప్రభుత్వం

**సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లకు రూ. 9 లక్షల ఫీజు**
**ఈ ఏడాది 60 పీజీ సీట్లను కేటాయించిన జాతీయ వైద్య మండలి**
**ఫీజుల నిర్ణయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర**


అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 5



ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సులకు ప్రభుత్వం ఫీజులను ఖరారు చేసింది. ఈ మేరకు తీసుకున్న నిర్ణయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ప్రభుత్వ కోటా సీట్లకు వార్షిక ఫీజును రూ. 30 వేలుగా, సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోటా సీట్లకు రూ. 9 లక్షలుగా నిర్ధారించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ఐదు వైద్య కళాశాలలకు ఈ విద్యా సంవత్సరం నుంచి 60 పీజీ సీట్లను జాతీయ వైద్య మండలి (ఎన్.ఎం.సి) కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సీట్లకు సంబంధించి ఫీజుల ఖరారుపై ప్రభుత్వం దృష్టి సారించింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించిన విధానంలో ఫీజులను సమీక్షించి ఈ తుది నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతో ఫీజుల ఉత్తర్వులు వెలువడనున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఈ ఏడాది నుంచే కొత్త పీజీ సీట్లలో ప్రవేశాలకు మార్గం సుగమమైంది.

# భారత్ పర్యటనలో భాగంగా కుదిరిన ఒప్పందాల అనంతరం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5 రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడారు. 'భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. అనేక అంశాల్లో ఇరు దేశాల మధ్య అవగాహన కుదిరింది. భారత్–రష్యా మధ్య 64 డాలర్ల వ్యాపారం జరుగుతోంది, దీన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తున్నాం. ఆయిల్, అణువిద్యుత్, విద్యుత్, మెడిసినల్ డ్రగ్స్ రంగాల్లో ఇండియాతో కలిసి పనిచేస్తాం'అని వెల్లడించారు.



# విద్యా,వసతి సౌకర్యాలు విషయంలో హెచ్ఎం,వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలి : ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్



నివాస్ న్యూస్ దుమ్ముగూడెం

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మరియు బాలబాలికలకు చదువుతోపాటు వసతి సౌకర్యాలు విషయంలో సంబంధిత హెచ్ఎం, వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అలాగే ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలం లోని గిరిజన సంక్షేమ నారాయణరావుపేట బాలురు మరియు మంగువాయి బడువ బాలికల ఆశ్రమ పాఠశాలలు మరియు గంగారం, ఆదర్శనగర్ జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగువాయి బాడవ, నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించి జరుగుతున్న పనులు నాణ్యతగా ఉండేలా చేయాలని సంబంధిత ఇంజనీర్లకు ఆదేశిస్తూ, హెచ్ఎంలు దగ్గర ఉండి మీకు నచ్చిన విధంగా పనులు చేయించుకోవాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల బాధ్యత రహితంగా విధులు నిర్వహిస్తూ పై అధికారుల ముందస్తు అనుమతి తీసుకోకుండా సెలవుపై వెళ్లిన నారాయణరావుపేట ఏ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు సోకాజ్ నోటీసులు జారీ చేసి హెచ్ఎం బాధ్యతల నుండి తప్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ కు ఆదేశించారు. అనంతరం మంగువాయి బడవ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనాలు చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయానుకూలంగా మెనూ ప్రకారం విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారము అందించాలని, వంట చేసిన తర్వాత ముందుగా హెచ్ఎం వార్డెన్ సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినీ విద్యార్థులకు వడ్డించాలని, ప్రతి నెల రెండవ శుక్రవారం నాలుగో శుక్రవారం తప్పనిసరిగా కెరీర్ గైడెన్స్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని హెచ్ఎం లకు సూచించారు. అనంతరం గంగారం జిపిఎస్ పాఠశాలలను సందర్శించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదర్శనగర్ జిపిఎస్ పాఠశాలల్లో సంబంధిత టీచర్ ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సరిగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారం రోజుల్లో తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రతి పిల్లవానికి అర్థమయ్యే రీతిలో బోధించి పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ తప్పనిసరిగా వచ్చేలా చూడాలని, సంబంధిత ఎస్సిఆర్పి వారానికి రెండు రోజులు ఆదర్శనగర్ పాఠశాలల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పిల్లలు గనుక సరిగా అర్థం చేసుకొని చెప్పలేని పక్షంలో తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ సి ఆర్ పి కి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట ఇన్చార్జి హెచ్ఎం బాలాజీ, మంగువాయి బడవ హెచ్ఎం వీరమ్మ, జిపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు లక్ష్మి, నిర్మల మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగారం జిహెచ్ఎంసి లో విలీనం: ఆల్ పార్టీల హర్షం!

## 'నాగారానికి కొత్త ఊపిరి, సమస్యలకు శాశ్వత పరిష్కారం' - నాయకుల వ్యాఖ్య




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం సర్కిల్ డిసెంబర్ 5 నాగారం మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో విలీనం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని శుక్రవారం రోజున నాగారం పట్టణంలోని ఆల్ పార్టీల నాయకులు హర్షాతిరేకాలతో స్వాగతించారు. ఈ విలీనం నాగారం ప్రాంత అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం:

ఇన్నాళ్లుగా మున్సిపాలిటీగా ఉన్నప్పటికీ నాగారంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పార్కులు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని నాయకులు తెలిపారు. జిహెచ్ఎంసి లో విలీనం వల్ల ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు పేర్కొన్నారు.

అభివృద్ధికి బలమైన ఊపిరి:

నాయకులు మాట్లాడుతూ, జిహెచ్ఎంసి బడ్జెట్, ఆధునిక సాంకేతిక వనరులు, పెద్ద స్థాయి మౌలిక వసతుల ప్రాజెక్టులు నాగారం ప్రాంతానికి అందుబాటులోకి వస్తాయన్నారు.

స్మార్ట్ సిటీ తరహా అభివృద్ధి

రోడ్డు విస్తరణ

ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ

శుద్ధి చేయబడిన తాగునీటి సరఫరా వంటివి సాధ్యమవుతాయని తెలిపారు.

అలాగే, ఈ విలీనంతో ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం:

ఈ విలీనం ద్వారా పుట్టిన సర్టిఫికేట్ నుంచి ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్సులు, భవన అనుమతులు వంటి అన్ని సేవలు ఆన్‌లైన్ ద్వారా సులభంగా అందుబాటులోకి వస్తాయని, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుందని నాయకులు తెలిపారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు:

నాగారం ప్రజల చిరకాల కోరిక అయిన జిహెచ్ఎంసి విలీనాన్ని అమలు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులకు ఆల్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి నిర్ణయం తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

జిహెచ్ఎంసి లో విలీనంతో ఇకపై నాగారం పట్టణంలో భారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మాణం, తాగునీటి పైపులైన్ విస్తరణ, వీధి దీపాల ఆధునికీకరణ వంటి పనులు త్వరలో ప్రారంభమవుతాయని నాయకులు వెల్లడించారు.

# జాతీయ స్థాయి క్రీడా పోటీలకు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులవల్లం విద్యార్థులు

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్. సుబ్రహ్మణ్యం రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/ 17 కేటగిరి నందుఎంపిక ఎస్. గౌతమి




నివాస్ న్యూస్ ప్రతినిధి సత్యవేడు

తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులవల్లం విద్యార్థులు ఎస్. గౌతమి పొదలకూరులో జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/ 17 కేటగిరి నందుఎంపిక అవడం జరిగింది. వీరు ఒరిస్సా... భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జెట్ తరపున పాల్గొనడం జరుగుతుంది జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్. సుబ్రహ్మణ్యం కృష్ణాజిల్లా, గన్నవరం జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలుర జట్టుకు అండర్/ 14 కేటగిరి నందుఎంపిక అవడం జరిగింది. వీరు ఒరిస్సా... భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జెట్ తరపున పాల్గొనడం జరుగుతుంది. ఈ మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు బి. కుమార్ ను ప్రధాన ఉపాధ్యాయులు ఏ యమ్ టీ. జయసుధ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ శ్యాంబాబు గ్రామస్తులు అభినందించారు.

# నూతన దంపతులకు చరవాణి ద్వారా ఆశీర్వాదాలు అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి



నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, దక్షిణ మధ్య రైల్వే ప్రాంతీయ వినియోగదారుల సలహా మండలి సభ్యులు వై. శ్రీనివాస్ రెడ్డి - శ్రీమతి ఇందిర దంపతుల కుమార్తె దివ్య, వరుడు రిషి వివాహం జరిగిన సందర్భంగా విశేషమైన సంఘటన చోటుచేసుకుంది. విదేశీ పర్యటనలో ఉన్న ఖమ్మం లోక్‌సభ సభ్యులు శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం కొత్తగూడెం కూలీ లైన్ ప్రాంతంలోని శ్రీనివాస్ రెడ్డి - ఇందిర దంపతుల నివాసానికి విచ్చేసి, నూతన వధూవరులతో దూరవాణి, చిత్రఫోన్ (వీడియో మాట్లాడిక) ద్వారా మాట్లాడి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంలో శ్రీనివాస్ రెడ్డి - ఇందిర దంపతులు హృదయపూర్వకంగా ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎంపీ రఘురాం రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెడ్డి దంపతులు ఎంపీ రఘురాం రెడ్డి కు పుష్ప గుచ్ఛం అందించి,సాలువా కప్పి గౌరవ సత్కారం చేశారు.

# శ్రీనగర్ గ్రామపంచాయతీ 5వ వార్డు అభ్యర్థిగా లగడపాటి రమేష్ చంద్ నామినేషన్




నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీనగర్ గ్రామపంచాయతీ 5వ వార్డుకు అభ్యర్థిగా లగడపాటి రమేష్ చంద్ నేడు నామినేషన్ దాఖలు చేశారు. శ్రీనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమేష్ చంద్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద సమర్పించారు. మాజీ ఉపసర్పంచ్‌గా పనిచేసిన ఆయన, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు

# వనపర్తి జిల్లా స్థాయి మౌంటెన్ సైకిల్ పోటీలు.

## విశ్రాంత పిఈటి.బి గోపాలం

నివాస్ న్యూస్ ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, వనపర్తి జిల్లా ఇంచార్జ్ విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలోఈనెల 7.న ఆదివారం ఉదయం 9 గంటలకు వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వనపర్తి జిల్లా స్థాయి మౌంటెన్ సైకిల్ పోటీలు బాలికలకు 5 కిలోమీటర్లు, బాలురకు 10 కిలోమీటర్లు నిర్వహిస్తున్నామని వనపర్తి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఇంచార్జ్ బి.గోపాలం తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల బాలబాలికలు ఈనెల 7న ఆదివారము ఉదయం 9గంటలకు బోనఫైడ్, ఆధార్ కార్డుతో, సొంత సైకిల్ తో ఖిల్లా ఘనపూర్ కేజీబీవీ పాఠశాల పిఈటి చిట్టెమ్మకు రిపోర్టు చేయాలని బి .గోపాలం తెలిపారు .వనపర్తి జిల్లా స్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలు 14,16,18, సంవత్సరాల లోపు బాల బాలికలకు(5,10కి.మీ) పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేసి, ఈ నెల చివరి వారంలో రంగారెడ్డి జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి సైకలింగ్ పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాలోని పిఈటిలు ,పిడీలు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని బి.గోపాలం తెలిపారు.

# ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు వాగు నాయక్ పెద్దపల్లి లో కార్యవర్గ సమావేశం




పెద్దపెల్లి జిల్లా డిసెంబర్ 5 న్యూస్

వాగు నాయక్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా యందు కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సమావేశంలో కంపెనీ కార్యవర్గ సభ్యులు పాల్గొని ఉద్యోగులకు ఈ పీ ఎఫ్ నుండి జి పి ఎఫ్ కన్వర్షన్ చేయాలని, ఆర్ ఓ ఆర్ పాటించాలని, గవర్నమెంట్ జీవో ప్రకారం ఫోకల్ పాయింట్లలో ఎస్ టి ఉద్యోగులను నియమించాలని యాజమాన్యానికి డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కార్మికుల సమస్యలపై, నూతన డైరీ ఆవిష్కరణ గురించి చర్చించడం జరిగింది. మరియు కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేయడం జరిగింది. హర్జీ నాయక్ కంపెనీ ప్రెసిడెంట్ శ్రీరామ్ నాయక్ కంపెనీ సెక్రటరీ

# గ్లోబల్ సమ్మిట్‌కు త్రీ-లేయర్ భద్రత!

## వెయ్యికి పైగా సీసీ కెమెరాల నిఘా: డీజీపీ శివధర్ రెడ్డి సమీక్ష, ఉన్నతాధికారుల భేటీ





నివాస్ న్యూస్ / రంగారెడ్డి (కందుకూర్), డిసెంబర్ 5 రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ భద్రతా ఏర్పాట్లు, బందోబస్త్‌పై తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులతో సమావేశం నిర్వహించి, ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థను ఆయన దగ్గరుండి పరిశీలించారు. ఈ సమీక్షలో డీజీపీతో పాటు అడిషనల్ డీజీపీలు మహేష్ భగవత్, డీఎస్ చౌహాన్, ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్, టీజీ ఐఐసీ ఎండీ శశాంక్, ఐజీ రమేష్ రెడ్డిలు పాల్గొన్నారు.

3 వేల మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు

సమీక్ష అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌కు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు వేగంగా పూర్తవుతున్నాయని తెలిపారు. ఈ సమ్మిట్‌కు సుమారు 3 వేల మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు హాజరుకానున్నారని, వారికి డిసెంబర్ 8, 9 తేదీల్లో మాత్రమే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. ఆ తర్వాత నాలుగు రోజుల పాటు సర్వసాధారణ ప్రజలకు అనుమతి ఉంటుందని తెలిపారు.

మూడంచెల భద్రత - వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలు

వీఐపీ ప్రతినిధుల భద్రత కోసం మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు. గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతంలో అడుగడుగునా నిఘా కోసం వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు, అవన్నీ సెంట్రల్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానంగా ఉంటాయని తెలిపారు. భద్రత విషయంలో ఏమాత్రం పొరపాటు జరగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన



ఆదేశించారు. రేపు సాయంత్రం లోపు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేస్తామని డీజీపీ స్పష్టం చేశారు.

బందోబస్త్ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వద్దు:

తెలంగాణ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నందున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని అధికారులకు సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణకు వెయ్యి మంది సిబ్బంది

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సుమారు వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని నియమించనున్నట్లు డీజీపీ తెలిపారు.


రహదారుల మళ్లింపు, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ట్రాఫిక్ మార్షల్స్‌ను కూడా నియమించనున్నట్లు వెల్లడించారు.


సమ్మిట్ జరుగుతున్న రెండు రోజుల పాటు సాధారణ ప్రజలకు కొన్ని మార్గాల్లో రహదారి మళ్లింపులు అమలులో ఉంటాయని, ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం జరకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ తెలిపారు.

సమ్మిట్‌కు సంబంధించిన పోలీసు సిబ్బందికి అవసరమైన బేరక్స్, మెస్, కిచెన్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై కూడా అధికారులు విస్తృతంగా చర్చించారు.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా దీరవత్ వీరన్న నామినేషన్.

## అభివృద్ధి కోసం ఓటు - గ్రామ రూపు మారుస్తానని దీరవత్ వీరన్న





మహబూబాబాద్ జిల్లా సీరోల్ నవంబర్ 05(నివాస్ న్యూస్): మండలం చింతపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగావి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దీరవత్ వీరన్న శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మారిపోయింది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అందరూ కలిసి నినాదాలతో శోభాయాత్రగా నడుచుకుంటూ ఎన్నికల కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి దీరవత్ వీరన్న మాట్లాడుతూ, "మీ విశ్వాసమే నాకు బలం. మీతో కలిసి గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, శుభ్రత, ప్రకాశవంతమైన వీధులు,వీధి దీపాలు, వృద్ధాప్య, వితంతు పింఛన్లు, పేదలకు గృహ నిర్మాణ సౌకర్యం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తాను." అని స్పష్టం చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు జీరిపోతుల మహేష్ గౌడ్,పాల్గొని వీరన్న విజయానికి గ్రామస్తులు ఐక్యంగా కట్టుబడాలని పిలుపునిచ్చారు. ప్రజా సేవకు అంకిత భావంతో పనిచేసే అభ్యర్థి దీరవత్ వీరన్న గ్రామ అభ్యున్నతికి కృషి చేస్తాడని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఆనందంతో కలిసి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో, ఎన్నికల్లో చింతపల్లి గ్రామంలో రాజకీయ వాతావరణం మరింత చురుగ్గా మారింది. ప్రజల సంపూర్ణ మద్దతుతో దీరవత్ వీరన్న విజయం ఖాయమని కాంగ్రెస్ కార్యకర్తలు నమ్మకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అడిషనల్ కలెక్టర్

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం ...



నివాస్ న్యూస్ ప్రతినిధి

హనుమకొండ అడిషనల్ కలెక్టర్, ఇన్చార్జి డీఈ వో గా ఉన్న వెంకట్ రెడ్డి పాఠశాల అనుమతి రెన్యూవల్ కోసం 60000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ జూనియర్ అసిస్టెంట్ మనోజ్ ను కూడా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు.

# ఇండిగో విమానాలు రద్దు కావడంతో తీవ్ర అవస్థలు పడుతున్న ప్రయాణికులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5

తన కూతురికి బ్లీడింగ్ అవుతుందని శానిటరీ ప్యాడ్ కావాలి ఇవ్వండని ఇండిగో సిబ్బందిని నిలదీసిన ప్రయాణికుడు ఈరోజు 550 కి పైగా ఇండిగో విమానాలు రద్దు.

# సికింద్రాబాద్ బోయిన్పల్లి పోలీసులు సినిమా తరహాలో కోట్లు స్వాధీనం



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5

ఆపరేషన్‌లో తరచుగా వాహనాలను మారుస్తూ హవాలామనీని రవాణా చేసే బి ముఠాను అరెస్టు చేశారు. పక్కా సమాచారం మేరకు, పోలీసులు ఒక మెకానిక్ సహాయంతో కారు డిక్కీ, టైర్లు మరియు సీట్లలో దాచిపెట్టిన దాదాపు ?4 కోట్లను స్వాధీనం చేసుకున్నారు.

# పాకిస్తాన్ పార్లమెంటులో గాడిద హల్చల్



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5

ఎంపీల కుర్చీలు, డెస్క్ లపైకి దూసుకెళ్లిన గాడిద గాడిద హంగామాతో ఒక్కసారిగా హడలిపోయిన పాక్ ఎంపీలు సోషల్ మీడియాలో వీడియో వైరల్

# ఐబొమ్మ రవికి తాము జాబ్ ఆఫర్ చేశామని వచ్చిన ఫేక్ వార్తలను కొట్టిపారేసిన సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు

## ఐబొమ్మ రవికి మేము జాబ్ ఆఫర్ చేశామనడం అవాస్తవం



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5

8 రోజుల కస్టడీలో రవి కొన్నిటికి మాత్రమే సమాధానం చెప్పాడు అతనికి తప్పు చేశానన్న బాధ అసలు లేదు.. అతను 3 బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినట్లు గుర్తించాం ఆర్థిక లావాదేవీలపై ఇంకా వివరాలు రాబట్టాల్సి ఉంది – సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు

# సామాన్యులకు శుభవార్త!

## వడ్డీ రేట్లు తగ్గించిన ఆర్బీఐ!




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5

చాలా రోజుల విరామం తర్వాత ఆర్బిఐ మానిటరీ పాలసీ కమిటీ తన కీలక నిర్ణయాలను శుక్రవారం ప్రకటించింది కీలకమైన రేపో రేటు ను పావు శాతం తగ్గించింది రేపో రేటును పావు శాతం తగ్గించవచ్చని ఎక్కువ మంది విశ్లేషకులు అంచనా వేశారు. అంచన ప్రకారమే కీలక వడ్డీ రేట్లును తగ్గించింది, ఆర్బిఐ రెపో రేటు ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 5.5 శాతం నుంచి 5.25 శాతానికి దిగివచ్చింది... మూడు రోజుల పాటు నిర్వహించిన ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశాల అనంతరం తీసుకున్న నిర్ణయాలను కేంద్ర బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం ఉదయం వెల్లడించారు. ఈ ఏడాదిలో వడ్డీ రేట్ల కోత విధించడం ఇది నాలుగో సారి కావడం గమనార్హం. అదే సమయంలో టి డి పి వృద్ధి క్యూ 2లో 8.2 శాతానికి బలపడడం విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళు తున్న కారణంగా రూపాయి బక్క చిక్కుతున్న వేళ యథాధత స్థితిని కొనసా గించవచ్చని మరికొందరు విశ్లేషిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మూడు విడుతల్లో ఆర్బిఐ రేపో రేటును ఒక శాతం తగ్గించడంతో 5.5 శాతానికి దిగిరావడం తెలిసిందే.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా మాలోతు మహేష్ నామినేషన్.

ప్రజా ఆశీర్వాదాలతో ముందుకు సర్పంచ్ గెలుపుపై మహేష్.
అభివృద్ధి కోసం ఓటు గ్రామ రూపు మారుస్తానని మాలోతు మహేష్ హామీ
నాయకుల పూర్వాభిమానంతో మహేష్ నామినేషన్ గ్రామం పండుగ వాతావరణం.
కాంగ్రెస్ బలం మాలోతు మహేష్ కొత్తూరు(జి)లో జయధ్వజం ఎగరనున్న సంకేతాలు.

మహబూబాబాద్ జిల్లా కురవి నవంబర్ 05(నివాస్ న్యూస్): మండలం కొత్తూరు(జి) గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాలోతు మహేష్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మారిపోయింది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అందరూ కలిసి డప్పుల మోగింపులతో, నినాదాలతో శోభాయాత్రగా నడుచుకుంటూ ఎన్నికల కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాలోతు మహేష్ మాట్లాడుతూ, "మీ విశ్వాసమే నాకు బలం. మీతో కలిసి గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, శుభ్రత, ప్రకాశవంతమైన వీధులు, పేదలకు గృహ నిర్మాణ సౌకర్యం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తాను.'' అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతిమడుగు సహకార సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, కొత్తూరు(జి) గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు ఉప్పలయ్య పాల్గొని మహేష్ విజయానికి గ్రామస్తులు ఐక్యంగా కట్టుబడాలని పిలుపునిచ్చారు. ప్రజా సేవకు అంకిత భావంతో పనిచేసే అభ్యర్థి మహేష్ గెలిచి గ్రామ అభ్యున్నతికి కృషి



చేస్తాడని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఆనందంతో కలిసి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో, ఎన్నికల్లో కొత్తూరు(జి)లో రాజకీయ వాతావరణం మరింత చురుగ్గా మారింది. ప్రజల సంపూర్ణ మద్దతుతో మాలోతు మహేష్ విజయం ఖాయమని కాంగ్రెస్ కార్యకర్తలు నమ్మకంగా తెలిపారు.

# అయోధ్యలో టాటా గ్రూప్ అద్భుత ప్రాజెక్ట్ – 52 ఎకరాల్లో భారీ దేవాలయ మ్యూజియం





అయోధ్య/ హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5

అయోధ్య రామమందిరం ప్రారంభంతో ప్రపంచ దృష్టి మొత్తం ఈ పవిత్ర పట్టణంపై పడింది. ఈ వేళ మరో విశేషం ఏమిటంటేటాటా గ్రూప్ స్వయంగా ముందుకొచ్చి రామమందిరం సమీపంలోనే 52 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతమైన "టెంపుల్ మ్యూజియం" నిర్మించడానికి సిద్ధమైంది.

ఈ మ్యూజియం ప్రత్యేకత ఏమిటి?

ఈ ప్రాజెక్ట్ కేవలం మ్యూజియం మాత్రమే కాదు, భారతీయ ఆధ్యాత్మికత, కళ, సంప్రదాయాలు, దేవాలయ శిల్పకళఇవి అన్నిటినీ ఒకే చోట అనుభూతి చెందే భారీ సాంస్కృతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.

మ్యూజియంలోని ముఖ్య ఫీచర్లు:

భారతదేశం లోని ప్రాచీన దేవాలయాల వెయ్యేళ్ల చరిత్రను చూపించే థీమ్ గ్యాలరీలు

రామాయణం, పురాణాలు, భక్తి సంప్రదాయాన్ని ప్రతిబింబించే డిజిటల్ ఇంటరాక్టివ్ ప్రదర్శనలు

వివిధ యుగాలలో భారతీయ దేవాలయాల నిర్మాణ శైలిని వివరించే ఆర్కిటెక్చర్ ఎగ్జిబిషన్ హాల్స్

పురావస్తు విభాగంలో ప్రాచీన శిల్పాలు, శాసనాలు, శిలాయుగ కళాఖండాల ప్రదర్శన

చిన్నారులు, విద్యార్థులు, కుటుంబాల కోసం లెర్నింగ్ / కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ జోన్లు

విశాలమైన ప్రదేశంలో భక్తులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలు, విశ్రాంతి ప్రాంతాలు

ప్రాజెక్ట్ వెనుక టాటా ట్రస్ట్ దూరదృష్టి

టాటా ట్రస్ట్ ఈ మ్యూజియాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయోధ్యలోని యాత్ర, పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెందుతుండగా, ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊపును ఇవ్వనుంది.

అయోధ్యను అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రముగా నిలపనుంది

రామమందిరం నిర్మాణంతో ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అయోధ్య ప్రాధాన్యం పెరిగింది. ఇప్పుడు ఈ 52 ఎకరాల మ్యూజియం ఏర్పడితే

యాత్రికుల సంఖ్య మరింత పెరుగుతుంది

సాంస్కృతిక పర్యాటకానికి కొత్త దారి తెరుచుకుంటుంది

భారతీయ వారసత్వాన్ని ప్రపంచానికి చూపించే ఒక ఐకానిక్ ల్యాండ్‌మార్క్ గా నిలుస్తుంది

దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక – సాంస్కృతిక మ్యూజియంగా ఎదిగే అవకాశం ఈ ప్రాజెక్ట్‌కి ఉంది.

# శ్రీవారి దర్శనం పేరుతో మోసాలు.

## - ప్రజా ప్రతినిధుల నకిలీ సిఫార్సు పత్రాలతో మోసాలకు పాల్పడ్డ ఇద్దరు అరెస్ట్

తిరుమల నివాస్ న్యూస్ డిసెంబర్ 5

తిరుమలలో భక్తుల భక్తి భావాన్ని ఓ లాభాల మార్గంగా చేసుకుని నకిలీ పత్రాలతో మోసం చేస్తున్న ఇద్దరిని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు తిరుమల %××% టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తిరుపతి జిల్లా 04: పవిత్ర ప్రాంతం అయినటువంటి తిరుమలలో, స్వామి వారి దర్శనం కల్పిస్తామని భక్తులను మోసగించి ప్రజా ప్రతినిధుల పేరుతో నకిలీ ఎం.ఎల్.ఎ/ఎం.ఎల్. సి. రికమెండేషన్ లెటర్లు తయారు చేసి అమాయక భక్తుల నుంచి డబ్బులు దోచుకుంటున్నట్టు సమాచారం రావడంతో, పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నాయుడుపేటకు చెందిన బల్లి ప్రవీణ్ కుమార్ మరియు దేవత చెంచు బాలాజీ అనే ఇద్దరు వ్యక్తులు గత కొంతకాలంగా ఎం ఎల్ ఏ/ఎం ఎల్ సి .ల పేర్లతో నకిలీ లెటర్ ప్యాడ్లు తయారు చేస్తూ, బ్రేక్ దర్శనం ఏర్పాటు చేస్తామంటూ భక్తుల నుండి రూ.10,000/- నుంచి రూ.20,000/- వరకు వసూలు చేస్తున్నట్టు తేలింది. సూళ్ళూరుపేట ఎం ఎల్ ఏ. ఎన్. విజయశ్రీ, గూడూరు ఎం ఎల్ ఏ పాశం సునీల్ కుమార్, అలాగే ఎం ఎల్ సి.బల్లి కళ్యాణ్ చక్రవర్తిల పేర్లను దుర్వినియోగం చేస్తూ నకిలీ లెటర్లు తయారు చేసి హైదరాబాదుకు చెందిన భక్తులను మోసం చేస్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో వారి వద్ద నుంచి నకిలీ పత్రాల్లో ఉపయోగించిన డేటా, బ్యాంక్ పాస్ బుక్స్, రూ.1,000 నగదు వంటి ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే గూడూరు టౌన్ , తిరుమల టౌన్ లో కేసులు నమోదు కాగా, నిందితులు మరికొన్ని మోసాలకు కూడా పాల్పడ్డట్టు విచారణలో తేలింది. ఇద్దరి నకిలీ చర్యలకు సహకరించిన పరికరాలు ల్యాప్టాప్, ప్రింటర్, మొబైల్ ఫోన్లు పోలీసుల ఇదివరకే స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై స్పందించిన తిరుమల పోలీసులు, శ్రీవారి దర్శనం కోసం ఎటువంటి మధ్యవర్తులను నమ్మవద్దని, దర్శనం మరియు సేవా టిక్కెట్లు కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా కౌంటర్లలో మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టంగా హెచ్చరించారు. ఎవరైనా దర్శనం పేరుతో డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తప్పుడు రికమెండేషన్ లెటర్లపై మోసాలు ఆపేందుకు ఎస్పీ గారి ఆదేశాల మేరకు కఠిన చర్యలు, నిఘా కొనసాగుతాయని తెలిపారు. ఈ కేసు అరెస్టులకు తిరుమల పోలీసులతో పాటు టీటీడీ విజిలెన్స్ కూడా కీలక సహకారం అందించింది. మరెవరైనా ఇలాంటి మోసాలకు బలై ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాల్సిందిగా కోరారు.

సంప్రదించవలసిన నంబర్లు:

SHO One Town PS Tirumala: 94407 96769

SHO Two Town PS Tirumala: 94407 96772

మరిన్ని తాజా అప్డేట్స్ కోసం వాట్సప్ చానల్ ఫాలో అవ్వండి ??

https://whatsapp.com/channel/0029Vb5x89p4o7qE8tD1fE1H



# ఒక్కప్పటి బీసీ ఉద్యమం

**నేడు ప్రజల్లో బేధాభిప్రాయం..!**
**ఆర్. కృష్ణయ్యలో పుట్టిన ఆశయం..!**
**ఉద్యమంతో లాభం పొందింది ఎవరు..? చుంచు కుమార్**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5**

ఒకప్పుడు బీసీ ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన పేరు ు ఆర్. కృష్ణయ్య.
ఆయన పిలిస్తే విద్యార్థుల వేల మంది రోడ్డెక్కే రోజులు.
రిజర్వేషన్లు, హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, విద్యార్థుల హక్కులు
ఈ పోరాటాల ముఖచిత్రమే కృష్ణయ్య.
కానీ నేడు ప్రజల్లో పెరుగుతున్న ప్రశ్న మాత్రం ఇదే
“ఉద్యమం ఎక్కడో మాయమైపోయింది%ొ!
కృష్ణయ్య మాత్రమే రాజకీయాల్లో నిలిచారా..?
ఉద్యమనేత ? రాజకీయ నాయకుడు
మారింది మార్గమా?
లేక ఉద్దేశమా..?
దశాబ్దాల పోరాటం తర్వాత
కృష్ణయ్య వ్యక్తిగత రాజకీయ ఎదుగుదల సాధించారు.
అధికార ద్వారాలు తెరుచుకున్నాయి.
కానీ బీసీ సమాజం మాత్రం అదే స్థితిలో ఉంది.
ప్రజల్లో వినిపిస్తున్న వ్యాఖ్య:
“ఉద్యమం కృష్ణయ్యను ఎదిగించింది !
కాని కృష్ణయ్య బీసీ సమాజాన్ని ఎదగనీయలేదు.”
ఎక్కువ జనాభా ు అత్యల్ప ప్రతినిధ్యం
బీసీలు రాష్ట్రంలో 50% జనాభా,
కాని రాజకీయ దృశ్యం మాత్రం పూర్తిగా విరుద్ధయ
మంత్రివర్గాల్లో తక్కువ శాతం
అసెంబ్లీలో 10 – 12% మాత్రమే
కీలక నిర్ణయాధికార స్థానాల్లో దాదాపు లేరు
ప్రజల విమర్శలో నిండిన ప్రశ్న:“ఒక్క నాయకుడిని ఎదిగించడానికి
ఒక్క సమాజం వెనుకబడాలి ఎందుకు?
ఉద్యమయికష్టపడ్డవారు వేల మంది
లాభం పొందినవారు కొంతమంది మాత్రమే
ఉద్యమంలో యువత చేసిన త్యాగాలు
చదువు మానుకున్న విద్యార్థులు
ఉద్యోగాలు కోల్పోయిన నాయకులు
రాజకీయాల్లో ఎదగకుండా నలిగిన బీసీ కార్యకర్తలు
ఉద్యమం కోసం జీవితాలు పాడైపోయిన కుటుంబాలు
కానీ ఈ త్యాగాల ఫలితయి
వ్యక్తిగత రాజకీయాల వరకే పరిమితమైందని
ప్రజలు నేడు ఆగ్రహంతో చెబుతున్నారు.

ఒకవైపు నాయకుడి ఎదుగుదల,
మరోవైపు ఉద్యమం బలహీనతలిలి
విశ్లేషణ ఇదే చెబుతోంది
“కృష్ణయ్య ఎదిగాడు !
కానీ బీసీ ఉద్యమం ఎదగలేదు.”లిలి
ఉద్యమాన్ని ఒక వ్యక్తిపైనే ఆధారపెట్టడయ
ఆ వ్యక్తి ఎదుగుతుంది%ొ
కాని ఉద్యమం మాత్రం క్రమంగా నీరసమవుతుంది.
బీసీ ఉద్యమానికి ఇదే దురదృష్టం.
తుది హెచ్చరిక ు కొత్త తరానికి సందేశం
బీసీలు 50% జనాభా
కానీ నిర్ణయాలు తీసుకునేవారు 5% కూడా కాదు
ఓటు శక్తి ఉంది
కానీ అధికారం మాత్రం దూరంగానే ఉంది
ఉద్యమం జీవితాలను మార్చింది !
కానీ అధికార నిర్మాణాన్ని మాత్రం మార్చలేదు.
అందుకే కీలక ప్రశ్న:
“ఉద్యమాన్ని అడ్డుపెట్టుకొని లాభం పొందింది ఎవరు?
బీసీ సమాజమా? లేక వ్యక్తిగత రాజకీయాలా?”
భవిష్యత్ బీసీ రాజకీయ దిశను
ఇదే ప్రశ్న నిర్ణయిస్తుంది.

# హైదరాబాద్ - దేశానికి హృదయం

**రెండో రాజధాని కావాల్సిన సమయం!**
**వికాసానికి వనరులే రారాజు !**
**బజ్జుర్ల శ్రీనివాస్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల సంఘం జనరల్ సెక్రటరీ**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5

భారతదేశ అభివృద్ధికి బీజం వేయాలంటే పరిపాలనా భారాన్ని ఒకే నగరంలో కట్టి పెట్టి కాకుండా దేశమంతా పంచాలని వేమన మాటలా ప్రజలు కోరుతున్నారు ు

“పొంగునది వాడెవడో, పండించెనది రైతెవడో?”

అలాగే దేశ పరిపాలన నడుస్తున్న ఢిల్లీ మాత్రమే రాజుగా కాకుండా,

హైదరాబాద్ కూడా దేశం రెండో శ్వాసగా ఎదగాల్సిన సమయం వచ్చింది

అనే ఆలోచన ప్రజల్లో బలంగా పెరుగుతోంది.

ఈ జాతీయ చర్చను ముందుకు నడిపిస్తున్న ప్రముఖ జర్నలిస్ట్ నాయకుడు బజ్జుర్ల శ్రీనివాస్ స్పష్టంగా చెబుతున్నారు:

“హైదరాబాద్ ఇక రాష్ట్ర రాజధాని మాత్రమే కాదు%ొ% దేశ పరిపాలనను మోసే రెండో భుజం కావాల్సిన నగరం.”

ఎందుకు హైదరాబాద్ రెండో రాజధానిగా భావించాలి?

శ్రీనివాస్ వివరణ ు పాయింట్ బై పాయింట్‌లిలి

1. దేశపు నిజమైన ‘మధ్యబిందువు’ ు దక్షిణానికి సమాన హక్కు

భారతదేశ భూగోళంలో చూస్తే ు

ముంబై, బెంగళూరు, చెన్నై, విజయవాడ, రాయ్‌పూర్, నాగ్‌పూర్ ు అన్నింటికీ హైదరాబాద్ సమదూరంలో ఉంది.

దక్షిణ భారత రాష్ట్రాల దృష్టికోణంలో ఢిల్లీ చాలా దూరయ

అందుకే శ్రీనివాస్ స్పష్టంగా అంటారు:

“దక్షిణ భారతానికి కూడా పరిపాలనా శ్వాస అందాలంటే, రెండో రాజధాని హైదరాబాద్ కావాలి.”

సమానత్వం అంటే మాటలు కాదు ు

దేశ పరిపాలనా కేంద్రం కూడా దక్షిణం చేరాలి అనే ప్రజాహక్కు.

2. ఢిల్లీ శరదృతువు శీతాకాలం: పొగమంచు పాలిట రాజధాని

గత 10 ఏళ్లుగా ఢిల్లీని గాలే గుంభనంగా మింగేస్తోంది ు

సెప్టెంబర్ నుండి మార్చి వరకూ:
గాఢ పొగమంచు
ప్రమాదకర కాలుష్యం
విమానాలు నిలుపుదల
రైళ్లు గంటల తరబడి ఆలస్యం
పార్లమెంట్ కార్యకలాపాలు అడ్డంకులు

ఈ సందర్భంలో శ్రీనివాస్ స్పష్టమైన ప్రత్యామ్నాయం సూచిస్తున్నారు:

“శీతాకాల పార్లమెంట్ సమావేశాలను హైదరాబాద్‌లో జరిపితే దేశానికి అవరోధరహిత పరిపాలన.”

3. తెలంగాణ నిర్మిస్తున్న ‘భవిష్యత్ నగరం’ ు దేశానికి కొత్త నాడి

మేడ్చల్ – మల్కాజిగిరి పరిధిలో వేల ఎకరాల్లో నిర్మాణంలో ఉన్న

ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ ు

అంతర్జాతీయ స్థాయి సదస్సులు, పరిపాలనా కేంద్రాలు, పరిశోధనా సంస్థలు, భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయగల సామర్థ్యం కలిగినది.

శ్రీనివాస్ అభిప్రాయం:

“ఫ్యూచర్ సిటీని వింటర్ పార్లమెంట్ కేంద్రంగా మార్చితే దక్షిణ భారత ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక పటం మారిపోతుంది.”

4. మౌలిక వసతులు ు దేశంలోనే అత్యుత్తమం
అగ్రశ్రేణి విమానాశ్రయం
నాలుగు దిశలకు జాతీయ రహదారులు
మెట్రో, ఉపనగర రైళ్ల విస్తరణ
రింగురోడ్లు ు
ఐటీ – ఫార్మా – లాజిస్టిక్స్ హబ్

“సామర్థ్యం ఉన్న చోటే రాజధాని వికసిస్తుంది” అనే శ్రీశ్రీ



మాటలా

హైదరాబాద్ దగ్గర వనరులు, అవకాశాలు, భౌగోళిక సౌకర్యం అన్నీ ఉన్నాయి.

రాజ్యాంగపరంగా ు ఏది సాధ్యం? ఏది క్లిష్టం?

సులభంగా సాధ్యమైనవి:
పార్లమెంట్ వింటర్ సెషన్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడం
కేంద్ర శాఖల ఉప కేంద్రాల ఏర్పాటు
న్యాయవ్యవస్థ సౌత్ బెంచ్ నిర్మాణం
అడ్మినిస్ట్రేటివ్ టవర్ – జోన్ నిర్మాణం

తక్షణం సాధ్యం కానివి:
“రెండో రాజధాని” అనే అధికారిక హోదా
రాజ్యాంగ సవరణ అవసరం
రెండు సభల ఆమోదం
జాతీయ రాజకీయ ఏకాభిప్రాయం

శ్రీనివాస్ మాటల్లోే

“ఉద్వేగం కాదు శాస్త్రీయ ఆధారాలు చూపితేనే కేంద్రం ఒప్పుతుంది.”

ప్రయోజనాలు ు దేశానికి, తెలంగాణకు, దక్షిణ భారతానికి

1. దక్షిణ రాష్ట్రాలకు కొత్త ప్రాతినిధ్యం
దేశ పరిపాలనలో సమాన హక్కు
రాజకీయ – ఆర్థిక సమతౌల్యం

2. తెలంగాణకు భారీ ఆర్థిక విస్తరణ
పెట్టుబడుల వెల్లువ
రవాణా, రియల్ ఎస్టేట్ విస్తారం
లక్షల ఉద్యోగాలు

3. హైదరాబాద్ ు గ్లోబల్ సిటీగా ఎదుగుదల
అంతర్జాతీయ సదస్సుల కేంద్రం
ప్రపంచ దృష్టి ఆకర్షణ

సవాళ్లు ు అయినా అడ్డంకి కాదు
రాజ్యాంగపరమైన క్లిష్టత
భారీ పెట్టుబడులు
ఉత్తర రాష్ట్రాల వ్యతిరేకత

కానీ శ్రీనివాస్ శాశ్వతంగా చెప్పిన మాట:

“అసాధ్యం అనే మాటను సాధ్యంగా మార్చిన చరిత్ర హైదరాబాద్‌ది ఇది కూడా సాధ్యమే.”

బజ్జుర్ల శ్రీనివాస్ జాతీయ సందేశం

“హైదరాబాద్ దేశానికి రెండో శ్వాస కావాలి
ఫ్యూచర్ సిటీ దేశానికి రెండో నాడిగా మారాలి
దక్షిణ భారత ప్రజలకు సమానత్వం – అభివృద్ధిఅవకాశాలను అందించే కేంద్రంగా ఏర్పడాలి.”

“వికాసానికి మూలం అక్కడున్న వనరులు
వనరులన్నీ ఉన్న నగరం ు హైదరాబాద్.

అందుకే ఇది రెండో రాజధాని కావడం మాటల్లో కాదు ులదేశ అవసరంలో పునాది ఉన్న వాస్తవం.”

# ఫ్యూచర్ సిటీ హైదరాబాద్

**దేశ 2వ రాజధాని కావాలి**
**ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి**
**తెలంగాణ నుండి బలమైన సందేశం**
**కొలిపాక శ్రీనివాస్‌జాతీయ ప్రధాన కార్యదర్శి, రేవంత్ రెడ్డి సైన్యం**

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ డిసెంబర్ 5:**



ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ పౌరుడిగా, తెలంగాణ బీసీ నాయకుడిగా

మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఈ క్రింది డిమాండ్‌ను అధికారికంగా తెలియజేస్తున్నాను.

హైదరాబాద్‌ను దేశం యొక్క 2వ రాజధానిగా ప్రకటించాలి

1ఢిల్లీ కాలుష్యం – తీవ్ర చలి సమస్య:

సెప్టెంబర్ నుంచి మార్చి వరకు న్యూఢిల్లీ గగనతలాలు మంచుతో పూర్తిగా కప్పబడతాయి.

విమానాలు, రైళ్లు గంటల తరబడి ఆలస్యం ? ఎంపీలు, ప్రజలకు తీవ్రమైన ఇబ్బంది.

పార్లమెంట్ సమావేశాలకు కూడా తరచూ అంతరాయం.

ఈ పరిస్థితుల్లో శీతకాల సమావేశాలకు ప్రత్యామ్నాయం అత్యవసరం.

2?? దక్షిణ భారత కేంద్రంగా హైదరాబాద్ స్ట్రాటజిక్ ప్రాముఖ్యత

హైదరాబాద్‌కు దేశ ప్రధాన నగరాలతో ప్రత్యక్ష కనెక్టివిటీ:
ముంబై
చెన్నై
కోల్కతా
బెంగళూరు
గోవా
విజయవాడ
త్రివేంద్రం
రాయపూర్
శ్రేష్ఠమైన రోడ్డు – రైలు – ఎయిర్ కనెక్టివిటీతో

పార్లమెంట్ శీతకాల సమావేశాల్ని నిర్వహించడానికి భారతదేశంలో అత్యుత్తమ నగరం హైదరాబాద్.

3 ఫిర్జాదిగూడలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని ఫిర్జాదిగూడలో వేల ఎకరాలు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది.

ఇక్కడే:
పార్లమెంట్ 2వ కాంప్లెక్స్,
శీతకాల పార్లమెంట్ భవనం,
సంబంధిత కేంద్ర కార్యాలయాలు
అన్ని నిర్మించడానికి పూర్తి అవకాశముంది.

4?? తెలంగాణ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

మూడేళ్ల ప్రజాపాలనలో ముఖ్య కార్యక్రమాలు:
6 గ్యారంటీల అమలు
మహిళలకు ?2,500 ఆర్థిక చేయూత
పెన్షన్ ?4,000
గృహలక్ష్మి పథకం వేగవంతం
బీసీ యువత కోసం రాజీవ్ యువ వికాసం
కేంద్రం నుండి ?25,000 కోట్ల నిధుల సేకరణ

హైదరాబాద్‌ను గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా తీర్చిదిద్దడంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం కీలకం.

5?? సుప్రీం కోర్ట్ బెంచ్ ు హైదరాబాద్‌లో అవసరం

దక్షిణ భారత ప్రజలకు సులభ న్యాయసేవలు అందించాలంటే
హైదరాబాద్‌లో శాశ్వత సుప్రీం కోర్ట్ బెంచ్ అత్యవసరం.

అందుకే ు మన డిమాండ్
ప్రధాని నరేంద్ర మోదీ :
హైదరాబాద్‌ను అధికారికంగా భారతదేశ 2వ రాజధానిగా ప్రకటించాలి
శీతకాల / వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు
ఫిర్జాదిగూడ ు ఫ్యూచర్ సిటీ హైదరాబాద్‌లో నిర్వహించాలి
డిసెంబర్ 9 ు సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు
జై సోనియా – జై జై రాహుల్ – జయహో రేవంత్ రెడ్డి!

# మగవాళ్లను ట్రాప్ చేయడం..బిజినెస్ పేరుతో ముంచేయడం.. సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు తీయడం..! ఆ తర్వాత బెదిరించడం

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 5 ఓ కిలాడీ లేడీని హయత్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..! ఇప్పటికే రాచకొండ కమిషనరేట్ పరిధిలోనే మొత్తం ఎనిమిది కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.. ఇదే విషయాన్ని పోలీస్ అధికారులు ధృవీకరించారు... సూర్యాపేట జిల్లా పరిధిలోని ఒక పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను రెండవ వివాహం చేసుకున్న సదరు కిలాడీ లేడీ... సొంత పనులకోసం వచ్చే కారు డ్రైవర్ ను కూడా మభ్య పెట్టీ అతనివద్ద లక్షలు కాజేసినట్లు తెలిసింది.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు రాజకీయ నాయకులు.. పోలీస్ అధికారులు కూడా ఈమె ట్రాప్ లో పడి లక్షలు పోగొట్టుకున్నారని.. వాళ్ళతో ఉన్న సమయంలో రహస్యంగా చిత్రీకరించిన వీడియోలను చూపిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది..



# ముగిసిన ఉద్భవ్-2025 వేడుకలు

గుంటూరు జిల్లా ప్రతినిధి : గిరిజన విద్యార్థుల కళా నైపుణ్యాలను, ప్రతిభను వెలికితీసి దేశవ్యాప్తంగా చాటి చెప్పాలనే లక్ష్యంతో కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆరో జాతీయ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీ సంప్రదాయ, సంస్కృతి కళా ఉత్సవం ఉద్భవ్-2025 ఉత్సవాల ముగింపు వేడుకలు కెఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం ముగిశాయి.

విద్యార్థుల మధ్య జరిగిన కళా, సాంస్కృతిక ఉత్సవాల్లో ఓవర్‌లాల్ ఛాంపియన్ షిప్‌గా తెలంగాణ రాష్ట్రం నిలిచింది. మంత్రులు తెలంగాణ విద్యార్థులకు షీల్డులను ప్రదానం చేశారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు, అభిప్రాయాలు ఆలోచనలు, ఒకరికొకరు పరస్పరం మార్చుకోవడానికి, అవలంభించడానికి ఉద్భవ్-2025 వంటి వేడుకలు ఉపయోగపడతాయని మంత్రులు పేర్కొన్నారు. ఉద్భవ్-2025 ఉత్సవాలు దేశం నలుమూలల్లోని గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతులను కలిపి ఒకే చోట ప్రతిబింబించేందుకు దోహదపడిందని మంత్రి బాల వీరాంజనేయులు తెలిపారు. మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ 22 రాష్ట్రాల నుండి 405 పాఠశాలలకు చెందిన 1,800 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారని, వేర్వేరు భాషలు, సంస్కృతులు ఉన్నా ఐకమత్యంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అడవిలో పుట్టిపెరిగిన వారు సైతం అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది బాలబాలికలు తమ అద్భుత పాఠవాలతో దేశ సంస్కృతిని, సాంప్రదాయాలను ఎలుగెత్తి చాటడాన్ని అభినందించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి మల్లికార్జున్ నాయక్, గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి గౌతమీ తదితరులు పాల్గొన్నారు.